కార్మికులకు అందని లేబర్ డిపార్ట్‌మెంట్ పోర్టల్ సేవలు

మంథని, అక్టోబర్ 4: లేబర్ డిపార్ట్‌మెంట్ పోర్టల్ నెల నుంచి పని చేయక పోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం లేబర్ కార్యాలయానికి వచ్చే కార్మికులు, వారి కుటుంబ సభ్యులు పోర్టల్ పని చేయక పోవడంతో నిరాశతో వెనుతిరిగి పోతున్నారు. అసంఘటిత రంగంలోకి కార్మికులకు గుర్తించేందుకు ప్రభుత్వం ఈ కార్డులను జారీ చేస్తున్న విషయం విధితమే. ఈ లేబర్ కార్డుకు భవన నిర్మాణ రంగంలో పని చేసే కార్మికులతో పాటు ప్లంబర్లు, ఎలక్ట్రిషియన్స్, ప్లంబర్లు, కూలీలు, హమాలీలతో పాటు ఇతర రంగాల్లోని కార్మికులు అర్హులు. ఈ కార్డు పొందిన కార్మికులకు వివిధ ప్రయోజనాలు చేకూరడంతో పాటు ఆరోగ్య సంరక్షణ, బీమా, సామాజిక భద్రతతో పాటు పలు పథకాలకు అర్హులవుతారు. మంథని లేబర్ కార్యాలయ పరిధిలోని మంథని, ముత్తారం, కాల్వశ్రీరాంపూర్, ఓదెల గ్రామాలకు చెందిన దాదాపు 21వేల మంది వరకు కార్మికులను ఇప్పటికే లేబర్ కార్డులను కలిగి ఉన్నారు. 30 రోజులుగా లేబర్ డిపార్ట్‌మెంట్ పోర్టల్ పని చేయక పోవడంతో కార్మికులు, వారి కుటుంబ సభ్యులు కొత్త కార్డులు పొందేందుకు, ఉన్న కార్డులు రెన్యూవల్ చేయించుకోవడానికి, సహజ, ప్రమాదవశాత్తు మరణాలకు సంబంధించిన క్లెయిమ్స్ చేయించడానికి, వివాహ, ప్రసూతి సాయం పొందేందుకు దరఖాస్తు చేసుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. ఇటు మీ సేవా కేంద్రాల చుట్టూ.. అటు లేబర్ కార్యాలయానికి వెళ్తూ ఇబ్బందులు పడుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి పోర్టల్ సేవలను త్వరిత గతిన వినియోగంలోకి తీసుకురావాలని కార్మికులు కోరుతున్నారు.

త్వరలోనే పోర్టల్ పని చేస్తుంది

లేబర్ డిపార్ట్‌మెంట్ పోర్టల్ త్వరలోనే పని చేస్తుంది. పోర్టల్‌ను ప్రస్తుతం ఆప్‌డేట్ చేస్తున్న నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సేవలు నిలిచి పోయాయి. త్వరలోనే సేవలు అందుబాటులోకి వస్తాయి. కార్మికులు లేబర్ కార్డులు కొత్తగా పొందేందుకు, రెన్యువల్ చేసుకునేందుకు మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకుంటే వారి పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం.

డీ రవీందర్, సహాయ కార్మిక అధికారి, మంథని.

విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబురాలు

పెద్దపల్లి కమాన్: ట్రినిటీలో బతుకమ్మలతో విద్యార్థినులు

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 2 : పెద్దపల్లి ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ సంబురాలు, ట్రెడిషనల్ డే ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు, మహిళా అధ్యాపకులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, కళాశాల ఆవరణలో పెట్టి ఆడిపాడారు. మన సంస్కృతి, సంప్రదాయాలు విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో 20 ఏళ్లుగా ట్రినిటీ విద్యాసంస్థల్లో బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ దాసరి ప్రశాంత్‌రెడ్డి తెలిపారు. ట్రినిటీ ఫౌండర్ దాసరి మనోహర్‌రెడ్డి, చైర్మన్ ప్రశాంత్‌రెడ్డి సద్దుల బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ మణి గణేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

గాయత్రి డిగ్రీ-పీజీ కళాశాలలో..

పెద్దపల్లి గాయత్రి డిగ్రీ-పీజీ కళాశాలలో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటాయి. కళాశాల ఆవరణలో బతుకమ్మ ఆటపాటలు, కోలాట నృత్యాలతో హోరెత్తించారు. పండుగ విశిష్టతను భావితరాలకు తెలుపాలని చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. ప్రిన్సిపాల్ జే రవీందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మదర్ థెరిస్సాలో సంబురాలు

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 4: పెద్దబొంకూర్‌లోని మదర్‌థెరిసా ఇంజనీరింగ్ కళాశాలలో బతుకమ్మ సంబురాలను డైరెక్టర్ అడవల్లి నవత ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ టీ శ్రీనివాస్, అకౌంట్స్ ఆఫీసర్ పవన్‌కుమార్, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

రామగిరి, అక్టోబర్ 4: సెంటినరీకాలనీలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. మధ్యాహ్నం ప్రారంభమైన వేడుకలు రాత్రి వరకు ఉత్సాహంగా సాగాయి. ప్రిన్సిపాల్ చెరుకు శ్రీధర్‌రెడ్డి విద్యార్థినులను అభినందించారు. కార్యక్రమంలో డీఈఈ సతీశ్, సూపరింటెండెంట్ రవికుమార్, పరిపాలనాధికారి సుమన్, ఉద్యోగులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

శ్రీరామకృష్ణ భజన మండలికి అవార్డు

జ్ఞాపికలతో శ్రీరామకృష్ణ భజన భక్త మండలి సభ్యులు

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 4: హన్మంతునిపేటకు చెందిన శ్రీరామకృష్ణ భజన భక్తమండలికి యూనికాన్-2024 అవార్డు వచ్చినట్లు భక్తమండలి వ్యవస్థాపకుడు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో స్వరవాణి కల్చరల్ అకాడమీ, స్నేహ కల్చరల్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలో శ్రీరామకృష్ణ భజన బృందం ఇచ్చిన ప్రదర్శనకు గాను యూనికాన్-2024 అవార్డు వచ్చినట్లు తెలిపారు. ఇక్కడ సభ్యులు నాగుల మల్యాల వెంకటేశం, బయ్యా కొమురయ్య యాదవ్, కారుపాకల కనకయ్య, సత్యం, ఆరెపల్లి రాయలింగు, కందుల గురుస్వామి, కంది చంద్రయ్య, గుర్రాల శంకర్, యాదగిరి రమేశ్, చేరాలు, అడప సతీశ్, బాలసాని శంకర్, సురభి నందరావు, తదితరులు ఉన్నారు.

ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 4 : విధులకు సక్రమంగా హాజరు కాకుండా సివిల్ పంచాయతీలు చేస్తూ, ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లెల ప్రశాంత్ పెద్దపల్లి డీఈవోకు ఫిర్యాదు చేశారు. డీఈవో కార్యాలయ సూపరింటెండెంట్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఓదెల మండలం జీలకుంట ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు రౌతు కవీశ్వర్ తరచూ గైర్హాజరవుతున్నాడని, గ్రామంలోని భూ తగాదాల్లో తలదూర్చుతూ సీసీ రూల్స్ అతిక్రమిస్తున్నాడని ఆరోపించారు. ఉపాధ్యాయుడి వ్యవహారంపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు. ఇక్కడ డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గొర్రెనుకల సురేశ్, ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రశాంత్, సిద్ధార్థ్ తదితరులున్నారు.

డీసీవోగా శ్రీమాల..

పెద్దపల్లి, అక్టోబర్4: లాంగ్ లీవ్‌పై వెళ్లిన సీ శ్రీమాల తిరిగి పెద్దపల్లి డీసీవోగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు పెద్దపల్లి ఇన్‌చార్జి డీసీవోగా విధులు నిర్వహించిన బీ రామ్ మోహన్‌ను కరీంనగర్ డీసీసీబీ డీఆర్ ఓఎస్‌డీగా బదిలీ చేస్తూ కో -ఆపరేషన్ అండ్ రిజిస్ట్రార్ కో -ఆపరేటివ్ సొసైటీస్ డెరెక్టర్ పీ ఉదయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

సీ సెక్షన్ ప్రసవాలను నియంత్రించాలి

పెద్దపల్లి : సర్వేను పరిశీలిస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, అక్టోబర్ 4: సీ సెక్షన్ ప్రసవాలను నియంత్రించాలని, వాటికి సంబంధించి ఆడిట్ ఫాం నమోదు చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులకు సూచించారు. సీ సెక్షన్ ప్రసవాల నియంత్రణ పై కలెక్టరేట్‌లో శుక్రవారం ప్రైవేట్ వైద్యశాలల గైనకాలజిస్టులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని ప్రైవేట్ వైద్యశాలల్లో 90 శాతం సీ సెక్షన్ ప్రసవాలు జరుగుతున్నాయని, వీటిని 60 శాతానికి తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కొన్ని ప్రైవేట్ వైద్యశాలల్లో 100 శాతం సీ సెక్షన్ ఆపరేషన్లు చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. అనంతరం ఎనిమియా ముక్త్ భారత్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. డీఎంహెచ్‌వో ప్రమోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు, ప్రైవేట్ వైద్యశాలల గైనకాలజిస్టులు పాల్గొన్నారు.

సర్వేలో పొరపాట్లు ఉండొద్దు...

జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేలో ఎటువంటి పొరపాట్లు లేకుండా కుటుంబ వివరాలను సమగ్రంగా సేకరించాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష స్పష్టం చేశారు. పెద్దపల్లి 24వ వార్డులో జరుగుతున్న ఫ్యామిలీ డిజిటల్ కార్డు పైలెట్ ప్రాజెక్టు సర్వే ప్రక్రియను శుక్రవారం పరిశీలించారు. సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన గ్రామాలు, పట్టణంలోని వార్డు, డివిజన్‌లో ఏ ఒక్క కుటుంబాన్ని విడిచిపెట్టకుండా ప్రతి ఒక్కరి వివరాలను పకడ్బందీగా సేకరించి నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే పనులు ఈనెల 8 లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇక్కడ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, ఏఈ సతీశ్, సంబంధిత అధికారులు, సర్వే సిబ్బంది ఉన్నారు.

సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేయాలి

పెద్దపల్లి కమాన్/పెద్దపల్లి రూరల్, అక్టోబర్4: డీఎస్సీకి ఎంపికైన అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియ నేటిలోగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. ఎంపీడీవో ప్రాంగణంలోని ఎమ్మార్సీ కేంద్రంలో డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. డీఎస్సీ అభ్యర్థుల సర్టిఫికెట్ వెరిఫికేషన్ కోసం ఆరు కౌంటర్లను ఏర్పాటు చేశామని తెలిపారు. ఇప్పటి దాకా 177 మంది అభ్యర్థుల సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తయిందని, మిగిన 25 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు శనివారం లోగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట డీఈవో మాధవి, సంబంధిత అధికారులు ఉన్నారు

PUBLIC NOTICE

I, issue the Public Notice on behalf of SHRIRAM FINANCE LTD Godavarikhani Branch as under:

Sri Pusala Srinivas S/o Ramulu R/o LB Nagaar, Godavarikhani, Ramagundam Mandal of Peddapalli District needs loan by mortgaging the below mentioned property and the Finance Company also accepted for the same after verifying all the relevant documents with regard to the above said property.

SCHEDULE OF THE PROPERTY

ACC roofed house bearing H.No. 15-3-569 constructed in the open land in to an extent of 111.33 Square yards situated at LB Nagar internal locality of Godavarikhani of Ramagundam Mandal of Peddapalli District bounded as under:

East : House of Rayamallu bearing H.No. 15-3-570
West : House of K. Chandraiah bearing H.No. 15-3-568
North : Dead End Road
South : House of others

It is hereby informed that if any one has any objection with respect to the above property, please contact within 3 days from the date of notice with proper evidence, in default, SHRIRAM FINANCE LTD, Godavarikhani Branch will release the loan amount treating that there is no objection from anybody and no objection will be entertained thereafter.

Sd/- **Pettem Srinivas,** Advocate
Godavarikhani. Mobile No. 98494 28033

కోర్టు ఏర్పాటుకు అద్దె భవనం పరిశీలన

ఓదెల, అక్టోబర్ 4: ఓదెలకు ఇటీవల కోర్టు మంజూరైంది. ఓదెలలోని ఓ అద్దె భవనాన్ని శుక్రవారం పెద్దపల్లి ఆర్డీవో గంగయ్య పరిశీలించారు. మండల కేంద్రంలో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్‌లను కూడా పరిశీలించారు. ఇక్కడ ఏలాంటి సౌకర్యాలు అవసరమో అధికారులను అడిగి తెల్సుకున్నారు. ఇక్కడ తహసీల్దార్ యాకన్న, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

దుర్గామాత మండపాల్లో ప్రత్యేక పూజలు

జూలపల్లి : దుర్గామాత మండపంలో పూజల్లో పాల్గొన్న రఘువీర్ సింగ్

మంథని : 25 తలలతో రెండు సింహాల రథంపై కూర్చొని ఉన్న అమ్మవారి విగ్రహం

మంథని, అక్టోబర్ 4: దుర్గామాత శరన్న రాత్రోత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సాహంగా సాగుతున్నాయి. భక్తులు దుర్గామాత మండపాలను దర్శించుకొని పూజలు చేస్తున్నారు. గాంధీచౌక్ ఏరియాలో బజరంగ్ దళ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నది. మహారాష్ట్రలోని పేణిలో ఉగ్రరూపంలో ఉండే అమ్మవారి విగ్రహాన్ని దాతలు రాచకొండ చరిత-నరేష్ దంపతులు ప్రత్యేకంగా తయారు చేయించి తీసుకువచ్చారు. 25 తలలతో రెండు సింహాలు ఉండే రథంపై కూర్చొని ఉండే అమ్మవారి విగ్రహం భక్తులను ఎంతగానో ఆకర్షిస్తున్నది. రెండో రోజు అమ్మవారు గాయత్రి మాత అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు.

ముత్తారం, అక్టోబర్ 4: దేవీ నవరాత్రుత్సవాల్లో భాగంగా మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఖమ్మంపల్లిలో లీడర్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవిని గాయత్రి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

జూలపల్లి, అక్టోబర్ 4 : జూలపల్లి, అబ్బాపూర్, వడ్కాపూర్, కాచాపూర్, తేలుకుంట, కుమ్మరికుంటలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాల్లో మహిళలు మంగళహారతులతో తరలి వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మండల కేంద్రంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ అమ్మవారిని దర్శించుకున్నారు. రెండో రోజు అమ్మవారు బాలాత్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చినట్లు అర్చకుడు ఉద్దండ నవీన్ తెలిపారు. నాయకులు బండి రాజయ్య, మేర శ్రీనివాస్, పాలవేని సతీశ్, బండి స్వామి, నాడెం శ్రీధర్, ఉపేంద్రచారి, బాణాల కొమురయ్య పాల్గొన్నారు.

రామగుండంలో బీ థర్మల్ విద్యుత్ కేంద్రం గేట్‌వద్ద నినదిస్తున్న ఉద్యోగులు

జెన్‌కో ద్వారానే విద్యుత్ ప్లాంటు నిర్మించాలి

- సింగరేణి భాగస్వామ్యాన్ని వ్యతిరేకిస్తూ విద్యుత్ ఉద్యోగుల ధర్నా

జ్యోతినగర్(రామగుండం), అక్టోబర్ 4: రామగుండంలోని పాత 62.5మెగావాట్ల బీ థర్మల్ విద్యుత్ కేంద్రం స్థానంలో కొత్తగా ఏర్పాటు చేయనున్న 800మెగావాట్ల విద్యుత్ ప్లాంటును జెన్‌కో ద్వారానే నిర్మించాలని బీ థర్మల్ విద్యుత్ కేంద్రం ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. సింగరేణికి కొత్త ప్లాంటులో భాగస్వామ్యాన్ని వ్యతిరేస్తూ శుక్రవారం బీ థర్మల్ విద్యుత్ కేంద్రం మెయిన్‌గేట్ ముందు భోజన విరామ సమయంలో తెలంగాణ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ధర్నా చేపట్టారు. సింగరేణి, జెన్‌కో సంయుక్తంగా కొత్త ప్లాంటు ఏర్పాటుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ జేఏసీ పిలుపు మేరకు విద్యుత్ ఉద్యోగులు, ఇంజినీర్లు, కార్మికులు ఈ నిరసనలో పాల్గొన్నారు. జెన్‌కో ద్వారానే ఇక్కడ ప్లాంటు చేపట్టాలని ప్లకార్డులతో నినాదాలు చేశారు. బీ థర్మల్ కేంద్రం డీఈలు డీ శంకరయ్య, బాలకృష్ణ, సూర్యనారాయణరెడ్డి, కృష్ణమూర్తి, ఈఈ సత్యశ్రీనివాస్, ఏఈలు సీహెచ్ అనిల్‌కుమార్, రాజశేఖర్, కిశోర్, శివకుమార్, అకౌంట్స్ అధికారులు, కార్మికులు నరసింహులు, కృష్ణమూర్తి, వివిధ సంఘాల నాయకులు ఉన్నారు.

గుండ్లపల్లిలో బీఆర్‌ఎస్ నాయకుల పై కాంగ్రెస్ దాడి

గాయపడిన వెంకటరెడ్డి, కుమార్‌రెడ్డి

ఓదెల, అక్టోబర్ 4: గుండ్లపల్లి లో బీఆర్ఎస్ నాయకుల పై కాంగ్రెస్ పార్టీ నాయకులు దాడి చేసినట్లు మాజీ సర్పంచ్ పులుగు తిరుపతిరెడ్డి ఆరోపించారు. ఈ గ్రామంలో పెద్దిరెడ్డి కుమార్‌రెడ్డి అనే వ్యక్తి మృతి చెందగా, అతని అంత్యక్రియల్లో కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్‌కు చెందిన పెద్దిరెడ్డి వెంకటరెడ్డి, పులుగు తిరుపతిరెడ్డిపై దాడి చేసి గాయపర్చినట్లు తెలిపారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ నాయకులు అరాచాలకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. ఈ మేరకు కాంగ్రెస్‌కు చెందిన పెద్దిరెడ్డి తిరుపతిరెడ్డి, రఘుపతిరెడ్డి, కసిరెడ్డి మల్లారెడ్డిల పై పొత్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మాజీ సర్పంచ్ తెలిపారు.

ఎమ్మెల్సీగా గెలిపిస్తే న్యాయస్థానం ఏర్పాటుకు కృషి

- బీజేపీ అభ్యర్థి జీ రామకృష్ణారెడ్డి

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 4: ఎమ్మెల్సీగా తనకు అవకాశం ఇస్తే జిల్లా కేంద్రంలోనే న్యాయస్థానం ఏర్పాటుకు కృషి చేస్తానని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల రామకృష్ణారెడ్డి హామీ ఇచ్చారు. అమర్‌నగర్ కోర్టు ప్రాంగణంలో బార్ అసోసియేషన్ సభ్యులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యేగా పెద్దపల్లి ప్రజలకు అందించిన సేవలకుగాను తనను ఎమ్మెల్సీగా ఇక్కడి ప్రజలు, మేథావులు, న్యాయవాదులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లకిడి భాస్కర్, ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్, సీనియర్ న్యాయవాది సీ సత్యనారాయణ, పుట్ట రవి, హనుమాన్‌సింగ్, రమేశ్, గణేశ్, పర్శ సమయ్య, పల్లె సదానందం, బెజ్జంకి దిలీప్, వెల్లంపల్లి శ్రీనివాస్‌రావు, కుమార్, ఫహీం, కరుణాకర్ పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన

ఓదెల, అక్టోబర్ 4: హరిపురంలో రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు పై ఏవో భాస్కర్ శుక్రవారం అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ సాగు మొక్కకు రూ.20చొప్పున ఎకరాకు 57 మొక్కలు అవసరం అవుతాయన్నారు. మొక్క పూర్తి ధర రూ. 220 కాగా రైతుకు రూ.20కే అందిస్తున్నట్లు తెలిపారు . సబ్సిడీ వివరాలు వెల్లడించారు. కార్యక్రమంలో ఏఈవో రాకేశ్, కంపెనీ ప్రతినిధి అరవింద్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 4: పెద్దపల్లి క్లస్టర్ పరిధిలోని గ్రామాల రైతులకు ఆయిల్‌పామ్ పంట సాగుపై చీకురాయి రైతు వేదికలో శుక్రవారం ఏవో కాంతాల అలివేణి అవగాహన కల్పించారు. ఆయిల్ పామ్ పంట సాగుకు ప్రభుత్వం 90 శాతం సబ్సిడీ ఇస్తున్నదని, ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. సమావేశంలో ఏఈవో టీ వినయ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

ముత్తారం, అక్టోబర్ 4: పారుపల్లి లో వద్ద రైతులకు ఆయిల్ పామ్ పంట సాగుపై ఏవో అనూష అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఈవో శ్రీలేఖ, ఆయిల్ కంపెనీ ప్రతినిధి ప్రీతమ్ పాల్గొన్నారు.

విప్ లక్ష్మణ్ కుమార్‌ను కలిసిన నాయకులు

ధర్మారం,అక్టోబర్4 మున్నూరు కాపు సంఘం మండల కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను శుక్రవారం కలిశారు. ధర్మపురిలోని క్యాంప్ కార్యాలయానికి వెళ్లి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా ఎన్నికైన సంఘం మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులను లక్ష్మణ్ కుమార్ సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో నాయకులు నార ప్రభాకర్, కొడారి హన్మయ్య,కొత్త నర్సింహం,గాండ్ల స్వామి,నార సురేందర్,ఆకుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.మరో గ్రూప్ మున్నూరు కాపు సంఘం మండలాధ్యక్షుడు తన్నీర్ రాజేందర్ ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

మంథని, అక్టోబర్ 4: పట్టణంలోని నాలుగో వార్డు పరిధి గంగాపురిలో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేశ్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. కమిషనర్ మనోహర్, కౌన్సిలర్లు కుర్ర లింగయ్య, నక్క నాగేంద్ర శంకర్, కాంగ్రెస్ నాయకులు ముస్కుల సురేందర్ రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

అందుబాటులో పొద్దు తిరుగుడు విత్తనాలు

పెద్దపల్లి/ఓదెల, అక్టోబర్ 4: జిల్లాకు రెండు క్వింటాళ్ల పొద్దు తిరుగుడు విత్తన చిరు సంచులు కేటాయించినట్లు జిల్లా వ్యవసాయాధికారి ఆదిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 50 కిలోలు కమాన్‌పూర్ మండలానికి, మిగిలిన 150 కిలోలు ఓదెల మండలానికి కేటాయించినట్లు పేర్కొన్నారు. గుండారం రైతు వేదిక, ఓదెల రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉంటాయన్నారు. రైతులు సంబంధిత వ్యవసాయాధికారి లేదా ఏఈవోలను ఆధార్ కార్డు, పట్టా పాస్ పుస్తకంతో సంప్రదించాలని కోరారు.

యువత స్వశక్తితో ముందుకు రావాలి

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 4: ప్రభుత్వ ఉద్యోగాల కోసం యువత సమయాన్ని వృథా చేసుకోకుండా స్వశక్తితో పరిశ్రమలు స్థాపించించేందుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే విజయరమణారావు పిలుపునిచ్చారు. పట్టణంలోని అయ్యప్పదేవాలయం సమీపంలో ఏర్పాటు చేసిన శ్రీరామ డిస్కౌంట్ ఫ్యాక్టరీ షాపు, ప్రియాంక మెటర్నటీ ప్రైవేట్ దవాఖానను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ ఈర్ల స్వరూప, డాక్టర్లు స్వరూప్ కిరణ్‌గౌడ్, ప్రియాంక, నాయకులు రాజేందర్, శ్రీమాన్, శ్రీనివాస్, మహేందర్, అనిల్, మస్రత్, తదితరులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది ఒకరి ఆత్మహత్య

ఓదెల, అక్టోబర్ 4: గుండ్లపల్లికి చెందిన పెద్దిరెడ్డి కుమార్‌రెడ్డి (48) వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు పొత్కపల్లి ఎస్ఐ అశోక్‌రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. కుమార్‌రెడ్డి కొంత కాలంగా ఏ పని చేయకపోవడంతో పాటు మద్యానికి బానిసయ్యాడు. ఆరోగ్యం దెబ్బతినడంతో దీంతో జీవితం మీద విరక్తి చెంది బుధవారం పొలం వద్ద పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో పడిపోయాడు. స్థానికులు కరీంగనర్ దవాఖానకు తరలించి చికిత్స చేయిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందినట్లు పేర్కొన్నారు. కుమారుడు శ్రీకాంత్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కుటుంబ కలహాలతో వివాహిత

సుల్తానాబాద్ రూరల్, అక్టోబర్ 4 : దేవునిపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి పద్మ అలియాస్ మౌనిక (26) కుటుంబ కలహాలతో ఈ నెల 1న పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించింది. గమనించిన కుటుంబ సభ్యులు పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు, అక్కడి నుంచి కరీంనగర్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి శుక్రవారం చనిపోయింది. ఆమెకు భర్త రాజు, కొడుకు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు పోలీసులు పేర్కొన్నారు.

దుబ్బ పల్లిలో డీఎల్‌పీవో పర్యటన

మంథని రూరల్, అక్టోబర్ 4: దుబ్బపల్లి పంచాయతీలో డీఎల్‌పీవో సతీశ్ కుమార్ శుక్రవారం పర్యటించారు. పారిశుధ్య పనులను పరిశీలించారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రేణుక, జీపీ సిబ్బంది ఉన్నారు.

వరి పంటల పరిశీలన

ముత్తారం, అక్టోబర్ 4: పారుపల్లిలోని వరి పంటలను మంథని ఏడీఏ అంజని శుక్రవారం పరిశీలించారు. రైతుల సందేహాలను నివృత్తి చేశారు. ఇక్కడ ఏవో అనూష, ఏఈవో శ్రీలేఖ పాల్గొన్నారు.

ఎస్ఈ జన్మదిన వేడుకలు

ఎస్ఈ సుదర్శన్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ఉద్యోగ సంఘం నాయకులు

పెద్దపల్లి, అక్టోబర్4: టీజీఎన్పీడీసీఎల్ పెద్దపల్లి సర్కిల్ ఎస్ఈ బొంకూరి సుదర్శన్ జన్మదిన వేడుకలను విద్యుత్ శాఖ ఉద్యోగులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ఎస్ఈ సదర్శన్ ఉద్యోగుల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షుడు బొంకూరి శంకర్, టీజీవో జిల్లా అధ్యక్షుడు తూము రవీందర్, అకౌంట్స్ అండ్ పే ఆఫీసర్ వీ ప్రభాకర్, టీఎన్జీవో కార్యవర్గ సభ్యుడు వెంకట్ రాజం, ఉద్యోగులు, కాంట్రాక్టర్లు, ఎస్ఈకి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎస్ఈ వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డీఈలు బాలయ్య, రవి, ఏడీఈలు సత్యనారాయణ, సుగుణయ్య, విజయ్‌గోపాల్ సింగ్, రాజ్యలక్ష్మి, సీనియర్ అకౌంట్ ఆఫీసర్ శ్రీనివాస్, ఏఈలు రవీందర్, కోటేశ్వర్, శ్రీనివాస్, సురేశ్, సుజిత్, వంశీ, మహేందర్ రెడ్డి, కాంట్రాక్టర్లు అలుగుబెల్లి కృష్ణారెడ్డి, ఎం సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపిక

సుల్తానాబాద్, అక్టోబర్ 4 : కళాశాల క్రీడోత్సవాల్లో తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలకు సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి పెద్ది పార్థు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ రాంచంద్రారెడ్డి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎంపిక పోటీలను శుక్రవారం జగిత్యాలలో నిర్వహించారు. జిల్లా తరపున పార్థు తైక్వాండో పోటీల్లో పాల్గొన్నాడు. పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు తెలిపారు.

యునెస్కో సదస్సుకు కొమిరె వాసి

డాక్టర్ కే మల్లారెడ్డి

ఓదెల, అక్టోబర్ 4: ఈ నెల 10,11వ తేదీల్లో యునెస్కో వ్యవస్థాపక విద్యా సదస్సులో కొమిరె గ్రామానికి చెందిన ప్రొఫెసర్ డాక్టర్ కొత్తిరెడ్డి మల్లారెడ్డి పాల్గొనున్నారు. ప్రపంచంలోని వివిధ రంగాల్లో వేగంగా విస్తరిస్తున్న అవకాశాలకు అవసరమైన నైపుణ్యాలు మెరుగుపరచడానికి రెండు రోజుల సదస్సులో చర్చించనున్నట్లు మల్లారెడ్డి తెలిపారు. మల్లారెడ్డి ప్రస్తుతం హుజూరాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్నారు. యూనెస్కో సదస్సుకు ఎంపికకావడంపై కొమిరె గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-331783-All

CHANGE OF NAME

I, **S. SHANKAR S/o. SARLA ELLAIAH,** R/o. H.No. 3-35, Kapulapalli village of Peddapalli mandal & district. TG, have Changed my name as **SARLA SHANKAR S/o: SARLA ELLAIAH** for all purpose.

DASARA OFFER

★**Invest 15 Lakhs and get Monthly** Income 10,000/- for more details Contact: Dr. Financial Consultants. 8106826332, 9391665516. NT-333073

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571
9182 777 189